ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 27-03-2025 సాయంత్రం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025 ఆర్థిక బిల్లు, 3వ నంబర్ పద్దులపై రాజ్యసభలో చర్చ జరుగుతోంది.

2. కేంద్ర ప్రభుత్వం రైతుల హితకారిణి అని రైతుల అభ్యున్నతి కోసం నిరంతరాయంగా పూర్తి చిత్తశుద్ధితో పని చేస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

3. ప్రభుత్వం ఉబర్, ఓలా తరహాలో సహకార రంగంలో సహకార్ టాక్సీని ప్రారంభిస్తుందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు.

4. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు రంగస్థల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

**RS- FINANCE BILL**

2025 ఆర్థిక బిల్లు , 3వ నంబర్ పద్దులపై రాజ్యసభలో చర్చ జరుగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్రప్రభుత్వ ఆర్థిక ప్రణాళిక ఆమోదానికై కేంద్ర ఆర్థిక మంత్రి బిల్లును ప్రవేశపెట్టగా లోక్సభ ఇప్పటికే ఆమోదించింది. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు పి. చిదంబరం బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ... దేశంలో ఆహార వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, విద్య, ఆరోగ్య రక్షణ వ్యయం, నిరుద్యోగం పెరుగుతోందని అన్నారు. స్తంభించిన వేతనాలు, నిరుద్యోగం, క్షీణిస్తున్న వినిమయం, రూపాయి మారక విలువ, పెరుగుతున్న ఇంటి రుణం, అతి తక్కువకు

తగ్గిన ఇంటి పొదుపు వంటి సమస్యలతో దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోం దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య , ఆరోగ్యం, తదితర రంగాలకు నిర్దాక్షిణ్యంగా బడ్జెట్లో కోతను విధించిందని చిదంబరం ఆరోపించారు. ఆర్థిక బడ్జెట్ పై చర్చ ఇంకా కొనసాగుతోంది.

NSD

**SHIVARAJ-MSP DIRECTION:**

కేంద్ర ప్రభుత్వం రైతు నేస్తమని రైతుల అభ్యున్నతి కోసం నిరంతరాయంగా పూర్తి చిత్తశుద్దితో పని చేస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఈ దిశగా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ఉత్పత్తి కొనుగోలు చేసే పనిని ప్రారంభించినట్లు చెప్పారు. కనీస మద్దతు ధర తక్కువ ధరకు పంట అమ్మడు కాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు.

**సౌండ్ బైట్ శివరాజ్ సింగ్**

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణల్లో పంట సేకరణ కొనసాగుతోందని వివరించారు. ఈనెల 25 నాటికి ఈ రాష్ట్రాల నుంచి 2 లక్షల 46 వేల మెట్రిక్ టన్నుల కందిని సేకరించినట్లు ఆయన తెలిపారు.

**NSD**

## PM-HARICHAND THAKUR

సామాజిక సేవ, ఆధ్యాత్మిక వేత్త శ్రీ హరిచంద్ ఠాకూర్ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఈ రోజు ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వం, సమ న్యాయం కోసం ఆయన విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఠాకూర్ అందించిన సేవలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.

**ఎస్ డీ ఎస్**

**LS-COOPERATIVE TAXI:**

ప్రభుత్వం ఉబర్, ఓలా తరహాలో సహకార రంగంలో సహకార్ టాక్సీని ప్రారంభిస్తుందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. లోక్ సభలో ఈరోజు ఆయన ఒక చర్చలో పాల్గొని మాట్లాడుతూ... సహకార రంగాల నుంచి సౌభాగ్యం దిశగా అనే సూత్రం ఆధారంగా ఈ కార్యక్రమం చేపట్టిననట్లు చెప్పారు. వచ్చే కొన్ని నెలల్లో అతి పెద్ద సహకార టాక్సీ సేవలు ప్రారంభం అవుతాయని, ఇందులో ద్విచక్ర వాహనాలు, ట్యాక్సీలు, రిక్షాలు, కార్లు కూడా నమోదు చేసుకుని ట్యాక్సీలుగా సేవలందించవచ్చని ఆయన చెబుతూ...

సౌండ్ బైట్ ... అమిత్ షా

ఇందులో వచ్చిన లాభం సరాసరి డ్రైవర్ కు అందుతుందని తెలిపారు. సహకార్ సే సమృద్ధి అనేది కేవలం ఒక నినాదం కాదని, కేంద్ర సహకార శాఖ గత మూడున్నర సంవత్సరాల పాటు రేయింబవళ్లు కష్టపడి ఈ పథకాన్ని సాకారం చేస్తున్నట్లు చెప్పారు.

**NSD**

**ASWINI 5G MARKET.**

ప్రపంచంలో 5జి మార్కెట్ లో దూసుకుపోతున్న రెండో అతి పెద్ద దేశంగా మన దేశం నిలిచిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. కొత్త ఢిల్లీలో ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి ఫలితంగా వివిధ రంగాలు గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్నాయని ఆయన అన్నారు. వివిధ రంగాలలో సుమారు 11 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. భారత రైల్వేలు 1.6 బిలియన్ టన్నుల సామర్థ్యంతో అతిపెద్ద రవాణ వ్యవస్థగా అవతరించిందని అలాగే దేశంలో ఓడరేవులు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. గత పదేళ్లలో దేశంలోని మెడికల్ కళాశాలలో ఐఐటీలు రెట్టింపు అయ్యాయని అన్నారు.

**సౌండ్ బైట్ ... అశ్విని వైష్ణవ్**

**NSD**

**THEATRE DAY WITH BYTE**

ప్రపంచవ్యాప్తంగా ఈరోజు రంగస్థల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. విభిన్న దేశాల సంస్కృతులను ప్రతిబింబించే కళల ప్రాముఖ్యత తెలియజేస్తూ , కళాకారుల సేవలను గుర్తించే ఉద్దేశంతో ఏటా మార్చి 27ను రంగస్థలం దినోత్సవా న్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. కాగా నాటక రంగం - శాంతి సంస్కృతి అన్న అంశాన్ని ఈ సంవత్సరపు ఇతి వృతంగా ప్రకటించారు. రంగస్థల కళాకారుడు , ప్రముఖ బాలీవుడ్ నటుడు పునీత్ తివారి ఈ సందర్భంగా ఆకాశవాణితో తన ఆలోచనలను పంచుకున్నారు.

NSD

**REV. ADD TN- WAQF BOARD**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. రాజ్యాంగం లో పేర్కొన్న ప్రాథమిక హక్కులకు కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ బిల్లు వ్యతిరేకంగా ఉందని, వక్ఫ్ బోర్డు అధికారాలను ఈ బిల్లు అణగదొక్కుతోందని తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్ కే స్టాలిన్ ఆ రాష్ట్ర శాసనసభలో వ్యాఖ్యానించారు.

NSD

## SHAH-HURRIYAT

హురియత్ కు చెందిన రెండు అనుబంధ సంస్థలు తెహ్రీఖి ఇస్తేఖ్ లాల్ , తహ్రీఖ్-ఏ ఇస్తికామత్ తమ వేర్పాటు ధోరణిని విడనాడాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టిన నవీ న భారత్ నిర్మాణం పట్ల రెండు సంస్థలు

విశ్వాసం ప్రకటించాయని ఆయన సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. కశ్మీర్లో ఐక్యత నెలకొనడంతో వేర్పాటువాదం అంతరిస్తోందని ఆయన తెలిపారు.

ఎన్ డీఎస్

**ఐపీఎల్**

ఐపీఎల్ టీ20లో భాగంగా ఈ రాత్రి హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు పోటీ పడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. మ్యాచ్ ఆరంభానికి ముందు ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీత విభావరి ఏర్పాటు చేశారు. ఐపీఎల్ మ్యాచ్ లకు వెళ్లే క్రికెట్ అభిమానుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియానికి వచ్చేందుకు గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి బస్సులు నడుపుతారు.

డెస్క్

**LIBA-LAUNCH**

భారత్-శ్రీలంక మధ్య ఆర్థిక సంబంధాలు మరింత మెరుగు పరిచేందుకు, రెండు దేశాల మధ్యవాణిజ్య లావాదేవీల పటిష్టత కోసం శ్రీలంక ఇండియా బిజినెస్ అసోసియేషన్ (ఎల్ ఐ బీ ఏ) కార్యక్రమం ప్రారంభించింది. వాణిజ్య , ఆర్థికపరంగా ఇరుదేశాలు ప్రపంచ వ్యాప్తంగా మారేందుకు సహకారం ఇచ్చిపుచ్చుకోవాలన్నది ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది. ఎల్ ఐ బీ ఏ అధ్యక్షుడు సంతోష్ మీనన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుగంధ ద్రవ్యాలు, టెక్స్ టైల్స్ రంగాలలో శ్రీలం క మంచి చరిత్ర కలిగి ఉందని , ఈ విషయంలో భారత్ తో గట్టిగా సంబంధం కొనసాగించవలసిన అవసరం ఉందని అన్నారు. భారత్-శ్రీలంక దీర్ఘ కాలంగా

వాణిజ్య సంబంధాలు కలిగి ఉన్నాయని , ప్రస్తుత చొరవ భారత్ ఆర్థికశక్తిగా ఎదిగేందుకు దోహదపడుతుందని భారత్ హై కమిషనర్ సంతోష్ ఝా ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్ఎస్ డీ

**BALOCHISTAN-KILLED**

పాకిస్థాన్ లోని బెలూచీస్థాన్ గ్వాదర్ జిల్లాలో చొరబాటుదారులుగా అనుమానిస్తున్న వారు గత రాత్రి ఆరుగురు ప్రయాణికులను కాల్చి చంపారు , పంజాబ్ ప్రావిన్స్ లోని కరాచీ వెళుతున్న బస్సును ఒర్మరా ప్రధాన రహదారిపై అటకాయించి ఈ ఘాతు కానికి పాల్పడ్డారని సీనియర్ పోలీస్ సూపరెంటెండెంట్ హాఫీజ్ బలోచ్ చెప్పారు.

ఎన్ ఎస్ డీ

**GAURAV::RZ EPP**
**27.03.2025**
**RS-FINANCE BILL**

The Rajya Sabha is discussing the Finance Bill, 2025 and the Appropriation (No. 3) Bill, 2025. The Finance Bill seeks to give effect to the financial proposals of the Central Government for the financial year 2025-2026. The Union Finance Minister moved the bill. The Finance Bill has already been passed in Lok Sabha. Initiating the discussion, P Chidambaram of Congress said, inflation in food, education and healthcare unemployment rate in the country has increased. He said, India is facing crisis like rising unemployment, stagnant wages, falling consumption, depreciating currency, rising household debt and lowest household financial saving. Mr Chidambaram accused the government of mercilessly cutting budgeted expenditure on education, health and others. The discussion is underway.

**<><><><>**
**ANUPAM/ DIPENDRA/ 1559 HRS.**
**GAURAV EP-I 27.03.2025**
**SHIVRAJ- MSP DIRECTION**

Union Agriculture Minister Shivraj Singh Chouhan emphasized that

the central government is farmer-friendly and continuously working with full commitment for the betterment of farmers. He said, in this direction, the work of purchasing the produce from farmers at the Minimum Support Price (MSP) is also being done. Mr. Chouhan said that State governments to ensure that there is no purchase below MSP. Mr. Chouhan informed that procurement is continuing at MSP in Andhra Pradesh, Gujarat, Karnataka, Maharashtra, and Telangana. He added that, as of the 25th of this month, a total of 2.46 lakh metric tonnes of tur have been procured in these states, benefiting over 1.71 lakh farmers. He said that the price of tur in Uttar Pradesh is currently running above MSP. The Minister also underlined that the work of purchasing the produce from farmers at MSP is being done. Mr. Chouhan said that in order to increase domestic production of pulses, encourage farmers, and reduce dependence on imports, the government has approved the procurement of tur, urad, and lentils under the Price Support Scheme (PSS) at 100 percent of state production for the procurement year 2024-25. He also added that the government is committed to purchasing 100 percent of tur from farmers through central nodal agencies.

**<><>RAHISUDDIEN/1722 HRS**

**GAURAV EP-I**
**27.03.2025**

**SHAH-HURRIYAT**

Union Home Minister Amit Shah today said that two more groups affiliated with the Hurriyat have discarded separatism. He stated that Jammu and Kashmir's separatist groups, Tahreeqi Isteqlal and Tahreek-I-Istiqamat, have reposed their trust in the new Bharat built by Prime Minister Narendra Modi. The Home Minister made the announcement in a social media post, stating that separatism is breathing its last and that the triumph of unity is echoing across Kashmir.

**<><>PALLAVI/1553 HRS**

**MANOGYAN::SUSHMA DP-I**
**27.03.2025**

**REV. ADD TN-WAQF BOARD**

The Tamil Nadu Assembly passed a resolution urging the central

government to withdraw the proposed **Waqf** amendment bill.

While moving the bill in the assembly, Tamil Nadu Chief Minister M.K. Stalin said the Centre's **waqf** bill was against the fundamental rights enshrined in the constitution and undermined the powers of the **Waqf** Board.

**Kamaraj Jayaraman, CHENNAI, MAIL, 1402 HRS**

**GAURAV::RZ EPP 27.03.2025**

**LS-COOPERATIVE TAXI**

Union Home and Cooperation Minister Amit Shah has announced that the government will launch the 'Sahkar' taxi, a cooperative-run ride-hailing service modeled after Uber and Ola. Speaking during a debate in the Lok Sabha, Mr. Shah said the initiative is in line with Sahkar Se Samriddhi (Prosperity through Cooperatives). He mentioned that in a few months, a very large cooperative taxi service will be started, in which the registration of two-wheelers, taxis, rickshaws, and four-wheelers will be possible, and the profit will go directly to the driver. Mr. Shah emphasized that "Sahkar Se Samriddhi" is not just a slogan, and the Ministry of Cooperation has worked day and night over the past three and a half years to realize it. He also stated that a cooperative insurance company is soon going to be formed, which will handle insurance within the cooperative system of the country.

**<><><><>DIWAKER/ ANUPAM/ 1535 HRS.**

**MANOGYAN DP-I 27.03.2025**

**THEATRE DAY WITH BYTE**

The world is observing World Theatre Day today. The day is celebrated annually on the 27th of March for honoring the art of theatre, its practitioners, and its role in cultural exchange and human expression. The theme for this year is "Theatre and a Culture of Peace". Talking exclusively to Akashvani News, theatre artist and renowned Bollywood actor Punit Tiwari has shared his thoughts with us.

**[S/B-PUNIT TIWARI IN GNR MAIL]**

**<><><>PRIYA/1345 HRS**

**MANOGYAN::SUSHMA DP-I 27.03.2025**

**REV. ADD TN-WAQF BOARD**

The Tamil Nadu Assembly passed a resolution urging the central

government to withdraw the proposed **Waqf** amendment bill. While moving the bill in the assembly, Tamil Nadu Chief Minister M.K. Stalin said the Centre's **waqf** bill was against the fundamental rights enshrined in the constitution and undermined the powers of the **Waqf** Board.

**Kamaraj Jayaraman, CHENNAI, MAIL, 1402 HRS**

**MANOGYAN::SUSHMA DP-I**
**27.03.2025**
**ASHWINI - 5G MARKET**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw highlighted that India today has become the second largest 5G market in the world. Addressing an event in New Delhi today, the Minister emphasized that because of the government's focus, various sectors are getting fundamentally transformed. He added that close to 11 lakh crore investments are being done in different sectors.

Mr. Vaishnaw further asserted that Indian Railways is becoming the second largest carrier at 1.6 billion tons this year and ports are also growing at a tremendous pace. He mentioned that electronic manufacturing in the country was negligible ten years back, but today it has become among the top export items.

The Minister further added that the number of medical colleges and IITs in the country has doubled in the past ten years. Mr. Vaishnaw said that the entire South as well as the rich countries are willing to take India's UPI payment system. The Minister also announced that this year India plans to roll out first 'Made in India' chip.

**<><>PRIYA/RAHISUDDIEN/1246 HRS**